అదేమనగ - యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి, ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన ఎడల నీవు రక్షింపబడుదువు. ఏల యనగ నీతి కలుగునట్లు, మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును. ఏలయనగ ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడు రక్షింపబడును" హెబ్రి 10:9, 10,13.

HopeTractMinistry
*of Bethel Baptist Church*
P.O. BOX 1115 ● YORK, SC 29745 ● 803-684-1535
WWW.HOPETRACTS.ORG
The Love Of God (Telugu) Tract 563



# దేవుని ప్రేమ

"తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టు వానికంటే ఎక్కువయిన ప్రేమ కలవాడు లేడు"యోహాను 5:13 అయితే దేవుడు తన ప్రేమను వెళ్ళడి పరచుచున్నాడు, ఎట్లనగ మన మింకను పాపులమై యుండగనే క్రీస్తు మన కొరకు చనిపోయెను. రోమ 5:8 ఆ దినములలో అనేక నేరస్థులు రోమీయుల పాలనలో శిలువ మీద చంపబడిరి. కాని క్రీస్తు మనము చేసిన నేరముల కొరకు చనిపోయెను. ఆయనే దేవుని కుమారుడయిన యేసుక్రీస్తు. యేసుక్రీస్తు తన స్నేహితుల కొరకు ప్రాణము అర్పించుటయే కాక, తన శత్రువుల కొరకు కూడ చనిపోయెను. లోకము పాప పరిహార సమస్యకొరకు ఎదుకుచున్నది. దానికి జవాబు క్రీస్తు ద్వార ఇవ్వబడెను.

క్రీస్తుని రక్షకునిగ అంగీకరించిన అనేకులు దేవుని ప్రేమను పొంది సంతోషించుచున్నారు. సమాధానము ఈ లోకమందు గల డబ్బులోగాని, మరి దేనియందు లేదు. కాని యేసు నందు నీవు సమాధానము పొందగలవు. దేవుని కుమారుడయిన క్రీస్తు ఈ లోకములోనికి వచ్చునని ప్రవక్తలు ప్రవచించిరి. ఆయన వచ్చి శిలువలో తన ప్రాణమును అర్పించెను. పాపము లేనివాడును, పవిత్రుడును పాపుల కొరకు చనిపోయెను.

ప్రేమ దేవునిలో గలదు, "దేవుడే ప్రేమ" I యోహాను 4:8 లోకములు పుట్టకమునుపు దేవుడు ప్రేమ గలిగియున్నాడు అది క్రీస్తులో ప్రత్యక్షమాయెను. మన పాపముల కొరకు క్రీస్తు చనిపోవుటలో దేవుని ప్రేమ ప్రత్యక్షమాయెను. అనేకులు దేవుని దూషించుట, శపించుట, ఒట్టుపెట్టుకొనుట చేసి, ఆయనను నిరాకరించుచున్నారు. కాని దేవుడు వారిని ప్రేమించుచున్నాడు. త్రాగుబోతులను, వేశ్యలను, దొంగలను, దుర్మార్గులను ఆయన ప్రేమించుచున్నాడు.

అనేకులు జ్ఞానము లేనివారై, దేవుని మహిమను, క్షమమగు, మనుష్యుల యొక్క ప్రతి స్వరూపము, జంతువుల యొక్క ప్రతి మా స్వరూపముగ మార్చిరి. ఆయన తన సంఘముతో, మీరు సర్వలోకానికి వెళ్ళి ప్రతివారికి సువార్త ప్రకటించమని క్రీస్తు ఆజ్ఞ ఇచ్చెను. మార్క 16:15.

నాతో కలసి మీరు కొంచము ఆలోచించండి. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగ తన అద్వితీయ కుమారుని యందు విశ్వసించు ప్రతివాడు నిత్యజీవము పొందును. యోహాను 3:16 మనకు అనేక అలవాట్లు, ఆచారాలు, సమస్యలు సంస్కృతి, రకరకాల జాతులు, భాషలు కలిగి యున్నాము. అందరిని యేసు రక్షించగలడు. అందరిని ఒకటిగ చేయగలడు. ఈ ప్రపంచములో గల ధర్మ శాస్త్రము ఇతరులను ప్రేమించడములో విఫలము కావచ్చును గాని, క్రీస్తును కలిగినవారు అందరిని ప్రేమించుదురు. నల్లనివారు, తెల్లనివారు, ఎర్రనివారు, పసుపురంగు గలవారు అందరు దేవుని దృష్టిలో ప్రశస్తమయినవారు. "పరిశుద్ధాత్మ ద్వార దేవుని ప్రేమ మీలో కుమ్మరించబడుచున్నది".రోమ 5:5.

దేవుడు ఒక్కొక్కరిని ప్రేమించగలడు. రోమ 5:6-8 బలహీనుల పట్ల, దేవుని ఎరగని వారిపట్ల, మంచివారిపట్ల, దేవుడు అందరిని ప్రేమించుచున్నాడు. క్రీస్తు పాపులందరి కొరకు చనిపోయెను. మనము ఒక్కొక్కరము ఆయనను రక్షకునిగ అంగీకరించాలి. ఆయన గొప్ప ప్రేమను నీవు గుర్తించితివా. రక్షణ పొందుటకు ఆయన దగ్గరకు రమ్ము. తప్పకరమ్ము! క్రీస్తు శిలువను గురించి నీవు ఎవ్వుడయిన తలంచితివా? "విశ్వాసముకు కర్తయి, దానిని కొనసాగించువాడయిన యేసు వైపు చూచుచు, మన ఎదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము" హెబ్రి 12:2.